
# ప్రశ్నించే హక్కు సామాన్యుడికి లేదా? రంజిత్ రెడ్డి గో బ్యాక్



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి ఏప్రిల్ 19 :- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బషీరాబాద్ మండలంలో పర్యటించగా సభలో ప్రసంగిస్తుండగా సామాన్య జనాల నుండి ఆయనకు నిరసన సెగ తగిలింది.గత ప్రభుత్వం తరఫున అనగా బిఆర్ఎస్ ఎంపీ గా వున్నపుడు బషీరాబాద్ మండల కేంద్రంలో అన్ని ఎక్స్ప్రెస్ రైళ్లు అపిస్తాన్నాని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అది అమలు కాలేదు అదే విషయం అడుగుదాం అని వచ్చిన సామాన్య ప్రజానీకానికి మాట్లాడనివ్వకుండ స్టేజ్ పైకి పిలిచి మాట్లాడనివలేదని జైరాం చారీ అన్నారు. తాను గతంలో ప్రత్యేక రైళ్ళు బషీరాబాద్ లో ఆపాలని 25 రోజులపాటు అన్ని పార్టీలను కలుపుకుని సమ్మె చేయడం జరిగింది.అపుడు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఈ ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఇప్పటి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని అన్నారు.అలాగే సామాన్య జనాలు అందరూ కలిసి రంజిత్ రెడ్డి గో బ్యాక్.. రంజిత్ రెడ్డి గో బ్యాక్.. అంటూ నినాదాలు చేశారు.

## ఏకాంబరీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి ఏప్రిల్ 19 :- గురువారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల శంఖారావం పూరించారు. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ప్రజలు సంతోషంగా ఉండాలంటే కాంగ్రెస్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.తెలంగాణలోని 14ఎంపి స్థానాలకు గాను 14ఎంపి స్థానాలలో కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు. బషీరాబాద్ మండలంలోని పలు గ్రామాలను ఆయన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. మండలంలోని మైల్వార్, గోటిగా కుర్దు, నవల్గా, దామర్చేడ్, బషీరాబాద్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. స్థానిక సంస్థల సహకారంతో ప్రజలను భాగస్వాములుగా చేసి అభివృద్ధి వైపు ముందుకు వెళ్తుంది. తాను ఎంపీగా నాలుగు సంవత్సరాలు నిరంతరం ప్రజల శ్రేయస్సుకి కృషి చేశానని అన్నారు. అలాగే ఈసారి కూడా కార్యకర్తలు, నాయకులు తన గెలుపు కోసం పనిచేయాలని కోరారు.

# ప్రజలు మార్పు కోరుకున్నది....ఉన్నది ఊడగొట్టడానికి కాదు

## ఎల్కతుర్తి రోడ్ షో కార్యక్రమంలో బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్




జనవహిణి బ్యూరో భానుబాబు :- నా చివరి శ్వాస వరకు ప్రజలతోనే ఉంటా.కాంగ్రెస్ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చింది.ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను ఆగం చేసింది.రెండు లక్షల రుణమాఫీ ఏమైంది. క్వింటాలుకు 500ల భోనస్ హామీ ఏమైంది.మహిళలకు 2500ల సాయం ఎప్పుడిస్తారు.ఎల్కతుర్తి నుంచి పిట్లం వరకు జాతీయ రహాదారి తీసుకొచ్చిన.బండి సంజయ్ ఐదేళ్లలో ఏం చేశాడు.ఒక్క గుడి తెచ్చాడా...ఒక్క బడి తెచ్చాడా.ఎన్నికలు వస్తేనే బండి సంజయ్ రికి ప్రజలు గుర్తొస్తున్నారు.ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించేగొంతునవుతా.ప్రజలుఆశీర్వదించిపార్లమెంట్కుపంపాలి.తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నది ఉన్నది ఊడగొట్టడానికి కాదని కాంగ్రెస్ వస్తే ఇంకొదో మేలు చేస్తారని ఆశపడి ఓట్లు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే విధంగావ్యవహరిస్తోందనిద్దరిస్తారనుకుంటేన్నదిఊడగొడుతున్నారని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్.అన్నారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు.డిసెంబర్ 9న రైతు రుణమాఫీ 2లక్షలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆగస్టు 15 అనడమేంటని ప్రశ్నించారు. యాసంగి పంటకు 500ల భోనస్ ఇస్తామని ఇప్పుడు వచ్చే పంట నుంచి ఇస్తామని మాట దాట వేస్తున్నారని దుయ్యబట్టారు.రైతుభరోసాద్వారా15000, మహిళలకు2500ల సాయం, 500లకే సిలిండర్, రైతు కూలీలకు 12000ల సాయం వంటి హామీలను కాంగ్రెస్ నెరవేర్చడం లేదన్నారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలతో ప్రజలు నట్టేట మునిగారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.ఐదేళ్లలో బండి సంజయ్ ఐదు రూపాయల పని చేయలేదని అన్నారు.బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు.ఒక్క బడికి నిధులు తేలేదన్నారు.బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతునొక్కడానికి ఈడీ, సీబీఐ కేసులు పెడుతుందని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు.నా చివరి స్వాస వరకు ప్రజల వెన్నంటే ఉంటానని అన్నారు.ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఉండదు.వినోదన్న గెలిస్తే సంక్షేమం బండి వస్తే సంక్షోభం.మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఉండదని సీఎం రేవంత్ రెడ్డి కిందకు కాంగ్రెస్ పార్టీలో ఉన్నోల్లే నీళ్లు తేవడం ఖాయమని రసమయి బాలకిషన్ పేర్కొన్నారు.ఐదేళ్ల కాలంలో బండి సంజయ్ ఎంపీ అయ్యాక పార్టీ కోసమే పని చేశారని ఎన్నడూ ప్రజల బాగోగులు పట్టించుకోలేదని అన్నారు. ప్రజల మనోభావాలతో బండి సంజయ్ రాజకీయం చేస్తున్నారని గత పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ కి ఓట్లు వేసి ప్రజలు ఇప్పుడు తిప్పల పడుతున్నారని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోదన్నను గెలిపిస్తే ప్రజల సమస్యలపై సంక్షేమ పథకాల అమలు కోసం పార్లమెంటు లో కొట్లాడుతారని అదే బండి సంజయ్ కి ఓట్లేస్తే ప్రజలకు సంక్షోభం తప్పదన్నారు.ఏనాడూ కూడా బండి సంజయ్ పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై మాట్లాడలేదన్నారు.నిత్యం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ఆరాటపడే బోయినపల్లి వినోదన్ననే ఎంపీగా గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, బండ శ్రీనివాస్, స్వప్న, రవిందర్ గౌడ్, మహేందర్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు... రైతు రుణమాఫీ చేయాలనీ డిమాండ్...




(జనవాహిణి రిపోర్టర్)కరీంనగర్ :- చిగురుమామిడి మండలంలోని సీతారాంపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు.రైతు రుణమాఫీ చేయాలనీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని ప్రభుత్వం ఏర్పడి ఇన్నిరోజులు అయినా కూడా రైతులకు బోనస్ ఇంకా ఇవ్వలేదని అలాగే రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలనీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలవిగాని హామీలు ఇచ్చి ప్రజలని మోసం చేయాలనీ చూస్తుందని అందుకనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకం వచ్చిందని రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్ దేనని అన్నారు. అనంతరం ఉపాధి కూలిల దగ్గరికి వెళ్లి రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కారు గుర్తుపైన ఓటువేసి బోయినపల్లి వినోద్ కుమార్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య తో పాటు వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి కొమురయ్య సీతారాంపూర్ గ్రామశాఖ అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి నాయకులు గోగురి కృష్ణ రెడ్డి ముస్కుల కృష్ణ రెడ్డి బుద్ది సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకం పట్ల హర్షం - గీకురు రవీందర్, జెడ్పి ఫ్లోర్ లీడర్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి.



జనవాహిణి రిపోర్టర్ కరీంనగర్ చిగురుమామిడి ఏప్రిల్ 19 :- తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుర్రాల మల్లేశంను, రాష్ట్ర యువత అధ్యక్షులుగా పండుగ బాలు ముదిరాజును నియమించడం పట్ల జడ్పీ ఫ్లోర్ లీడర్, జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్ హర్షం వెలిబుచ్చుతు శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లాకు చెందిన ఇరువురు రాష్ట్ర స్థాయిలో పదవులు పొందడం పట్ల జిల్లా ముదిరాజ్ మహాసభ సభ్యులు పలువురు హర్షం వెలిబుచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా గుర్రాల మల్లేశం సుదీర్ఘ కాలంగా సంఘ శ్రేయస్సు కోసం పనిచేస్తూ, కరీంనగర్ లో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి విశేష కృషి చేశారు. మత్స్యకారుల సమస్యలు పరిస్కారం చేయుటలో ఎంతో చొరవ చూపారు. ముదిరాజు మహాసభ జిల్లా యువత అధ్యక్షునిగా పండుగ బాలు హైద్రాబాద్ వరకు పాద యాత్ర నిర్వహించి యువతలో చైతన్యం నింపారు. రాష్ట్ర స్థాయిలో సంఘం బలోపేతం అవుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. వీరిరువురి సేవలను గుర్తించి ముదిరాజు మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా, రాష్ట్ర యువత అధ్యక్షులుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర స్థాయిలో వీరి సేవలను వినియోగించుకొనుటకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి ఉపాధ్యక్షులు బండ ప్రకాశన్నకు ధన్యవాదాలు తెలిపారు.

# కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశాలు పొన్నం ప్రభాకర్



జనవహిణి బ్యూరో భానుబాబు :- హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ..హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ,మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ , ఆరేపల్లె మోహన్ , వెలిచాల రాజేందర్ , మండల అధ్యక్షులు , ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు.సన్నాహక సమావేశంలో భారీగా పాల్గొన్న హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు...మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలి.అందరూ కష్టపడి పనిచేయాలి..ఎన్నికల కోసం ఇప్పటికే నిన్న మానకొండూరు,హుజురాబాద్ నియోజకవర్గాల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకున్నాం.ఈరోజు హుస్నాబాద్ ,సిరిసిల్ల నియోజకవర్గాల సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం.రేపు వేములవాడ ,చొప్పదండి నియోజకవర్గాల్లో కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేశాం.హుస్నాబాద్ లో 304 పోలింగ్ బూత్ లు ఉన్నాయి..అన్ని పోలింగ్ బూత్ లలో మెజారిటీ రావాలి.గత ఎన్నికల్లో 260 పోలింగ్ బూత్ లలో మెజారిటీ వచ్చింది.ఈ ఎన్నికల్లో 304 పోలింగ్ బూత్ లలో మెజారిటీ తెచ్చుకోవాలి.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణం,500కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.ఎన్నికల తరువాత నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటాం.కొత్త రేషన్ కార్డులు రాబోతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ ఇస్తోంది.వర్షాకాలం పంట కి 500 బోనస్ ఇస్తాం.కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు నియోజకవర్గానికి ఏమైనా చేశాడా.బండి సంజయ్ ఏదైనా గ్రామంలో తిరిగడా.ఈ 10 సంవత్సరాల్లో కేంద్రం నుండి మన మండలానికి నియోజకవర్గానికి ఏ గ్రామానికి అయిన ఏమైనా చేశారా...?బిఆరెస్ ఎంపి అభ్యర్థి వాళ్ల పార్టీ నేతలకు కూడా చెయ్ కలపరు.నేను ఎంపి గా 5 సంవత్సరాలు ఏం చేసాను..మీరు బండి సంజయ్ , వినోద్ కుమార్ ఎంపిగా ఏం చేశారో చర్చిద్దాం.హుస్నాబాద్ ఎమ్మెల్యే అయితే మీ గౌరవం పెరిగేలా చేస్తా అన్నాను.ఈ 5 నెలల్లో విద్యాలయాలు , హాస్పిటల్ లు ఇలా ఎది ఉన్న మీ ముందుండి అన్ని కార్యక్రమాలు చేపట్టా..ఈరోజు ఇక్కడ మాట్లాడుతున్న అంటే మీ ఆశీర్వాదం.మీరు గెలిపించడం వల్లే ఎమ్మెల్యే అయ్యాను.నేను హైదరాబాద్ లో ఉన్నా ఎక్కడ ఉన్న ముందు హుస్నాబాద్ వాళ్లనే కలుస్తున్న.అభ్యర్థి ఎంపిక పార్టీ అధిష్ఠానం చూసుకుంటుంది.కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో కంటే కూడా హుస్నాబాద్ లో మెజారిటీ ఇవ్వాలి.304 బూత్ లలో మెజారిటీ వచ్చేలా కృషి



చేయాలి.మొన్నటి ఎన్నికల్లో చిగురుమామిడి మండలంలో వంద శాతం మెజారిటీ వచ్చింది.కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలీ.మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటా..మీకు అండగా ఉంటా.పార్టీ కోసం అందరూ కష్టపడాలి..మీ మీ బూత్ లలో మెజారిటీ వచ్చేలా కృషి చేయాలి.మంత్రి అన్నారు

